కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

శ్రీరస్తు


హస్తామలక స్తోత్రమ్

శుభమస్తు

- భావార్థములతో -










అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



Kiron Type Institute

– పూర్వాపరాలు –

హస్తామలక స్తోత్రం ఆదిశంకరుల జీవితానికి సంబంధించిందే. అందులోనూ ఆయన శిష్యులలో ఒకరైన హస్తామలకాచార్యుల వృత్తాంతం ఇది.

ఎంతో విస్మయాత్మకంగానూ, ఆత్మజ్ఞాన ప్రబోధకంగానూ ఈ కథ కనిపిస్తుంది. అలాగే మహనీయులు, సిద్ధపురుషులు, తపఃశక్తి సంపన్నుల స్పర్శ మూగవారిని మాట్లాడేలా చేస్తుందని, అంధులకు చూపు తెప్పిస్తాయని, వికలాంగులకు పరుగెత్తే శక్తిని ఇస్తాయని, చెవిటి వారికి వినికిడి శక్తిని సమకూరుస్తాయని రామాయణాది ఇతిహాసాలలోనూ, పురాణాలలోనూ తరచూ కనిపిస్తుంటుంది. అహల్య శాప విమోచనం ఇందుకొక ఉదాహరణ. పురాణాలు ఏనాటివో అనుకున్నా.. ఈ ఇతివృత్త దాదాపు క్రీస్తుశకం ఎనిమిదో శతాబ్దానికి చెందినదే. దీనివల్ల మన భారతీయ సనాతన సంప్రదాయంలో ఉన్న ఆచార్య పరంపర శక్తి ఎంతటిదో సులభంగా అవగత మవుతుంది.

ఆది శంకరులు దేశాటనం చేస్తూ బలి అనే గ్రామానికి వచ్చారు. శిష్యసహితంగా బలి గ్రామంలో ప్రవేశించిన శంకరులకు ఓ విచిత్ర సన్నివేశం ఎదురైంది. ఆ గ్రామంలో ప్రభాకరుడు అనే ఓ వేద పండితుడు ఉన్నాడు. తన ధర్మాన్ని తాను నిర్వర్తిస్తూ ఎంతో ఉత్తముడుగా పేరు పొందాడు ప్రభాకరుడు. అయితే ఆయన జీవితానికి ఓ పెద్ద సమస్య వచ్చి పడింది. సంతానాన్ని కోరుకున్న ఆయనకు ఓ చక్కటి మగ శిశువు జన్మించాడు. చూపులకు ఎంతో అందంగా, ఆరోగ్యంగా ఉన్నా... పుట్టినప్పటి నుంచి ఆ శిశివు ఎటూ కదలక, మెదలక ఉండేవాడు. అలా పెరుగుతూ పెరుగుతూ పదమూడు సంవత్సరాల వయస్సు దాగా వచ్చాడు. స్పృహలో లేక ఏది చెప్పినా వినక ఏమీ మాట్లాడక, ఎటు చూస్తున్నాడో ఎదుటి వారికి తెలియకుండా, అచేతనంగా పడి ఉన్న తన పిల్లవాడిని ఎందరెందరో వైద్యులకు, భూత వైద్యులకు కూడా చూపించాడు ఆ వేద పండితుడు. అయినా ఏమి లాభం లేకపోయింది.

..10

Kiron Type Institute

హస్తామలక స్తోత్రమ్ - భావార్థముతో -

శంకరాచార్య ప్రుచ్ఛ:

01. కస్త్వం శిశో! కస్య కుతోఽసి గన్తా
కిం నామ తే త్వం కుత ఆగతోఽసి।
ఏతన్మయోక్తం వదచార్భకత్వం
(ఏతద్ వద త్వం మమ సుప్రసిద్ధం)
మత్ప్రీతయే ప్రీతివర్ధనోఽసి॥

ఓ శిశువా! నీ వెవరవు? ఎవరివాడవు? ఎక్కడి నుంచి వచ్చావు? ఎక్కడికి వెళ్తున్నావు.? నీ పేరేమిటి? నీ మీద నాకు ఇష్టం పెరగడం కోసం దయచేసి నేను అడిగిన దానికి సమాధానాలు చెప్పు. అని శంకరులు అడిగారు.

- - - === - - -

హస్తామలక ఉవాచ:

02. నాహం మనుష్యో న చ దేవ య(క్షా)క్షో
న బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాః।
న బ్రహ్మచారీ న గృహీ వన(స్థో)స్థః
భిక్షు ర్న చాహం నిజబోధరూపః॥

హస్తామలక చెబుతున్నారు:

నేను మానవుడను కాను, దేవతను కాను, యక్షుడను కాను. - బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర జాతులకు చెందనివాడను. - నేను బ్రహ్మచారిని కాను. గృహస్తుడను కాను. వానప్రస్థుడను కాను. సన్యాసినికాను. - నేను నిజబోధ స్వరూపుడను.

- - - === - - -

03. నిమిత్తం మనశ్చ క్షురాది ప్రవృత్తౌ
నిరస్తాఖిలోపాధి రాకాశకల్పః।
రవిర్లోక చేష్టా నిమిత్తం యథా యః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

ఉపాధిరహితమై, ఆకాశమువలె వెలయుచు, సూర్యుడు లోకయాత్రార్థము తోడ్పడునట్లు, మనస్సుయును, నేత్రాది - ఇంద్రియములును స్వకార్య ప్రవృత్త ములగుటకుగాను నిమిత్తమాత్రముగనుండి తోడ్పడునదియును, నిత్య ఉపలబ్ధి స్వరూపమగు ఆత్మయే నేను.

- - - === - - -

04. యమగ్న్యుష్ణవ న్నిత్య బోధస్వరూపం
మనచక్షురాదన్య బోధాత్మకాని।
(మనచక్షరాదీ న్యబోధాత్మకాని।)
ప్రవర్త న్త ఆశ్రిత్య నిష్కమ్ప మేకం
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

అగ్నికి ఉష్ణము మాదిరి నిత్యజ్ఞానమెవరి స్వరూపమో, నిశ్చలమును, అద్వి తీయమును అగు దేనిని ఆశ్రయించి జడములగు మనశ్చక్షురాదికములు తమ తమ పనులలో తిరుగుచున్నవో, ఆ నిత్యబోధాత్మను నేనే.

- - - === - - -

05. ముఖాభాసకో దర్పణే దృశ్యమానో
ముఖత్వాత్ పృథక్త్వేన నైవాస్తి వస్తు।
చిదాభాసకో ధీషు జీవోఽపి తద్వత్

స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

అద్దమున ప్రతిబింబించు ముఖము, వాస్తవమగు ముఖమునుండి వేరుగానట్లు, చిదాభాసుడై తోచు జీవుడుకూడ ఏ నిత్యోపలబ్ధి స్వరూపమగు ఆత్మ నుండి వేరుకాదో ఆ ఆత్మను నేనే.

– – – === – – –

06. యథాదర్పణాభావ ఆభాసహానౌ
ముఖం విద్య తేకల్పనాహీన మేకం।
తథా ధీవియోగే నిరాభాసకో యః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

అద్దము తీసివేసిన ప్రతిబింబకల్పనలేని ముఖమొక్కటియే వెలయుమాదిరి బుద్ధి విలీనత పొందిన అద్వయ కల్పనయును, దానిని ప్రకాశింపచేయు కార్యమును లేకుండ ఏ అద్వితీయ వస్తువు తానొక్కటి వెలయుచున్నదో, ఆ నిత్య బోధాత్మయే నేను.

– – – === – – –

07. మనశ్చక్షురాదే ర్వియుక్తః స్వయం (యో)యః
మనశ్చక్షురాదే ర్మనశ్చక్షురాదిః।
మనశ్చక్షురాదే రగమ్యస్వరూపః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

బాహ్యాంతరేంద్రియ రహితము మనస్సుకు మనస్సు, నేత్రమునకు నేత్రము అయి ఆయా ఇంద్రియయములకు అగమ్యమగు ఏ నిత్యబోధాత్మస్వరూపము కలదో, అదియే నేను.

– – – === – – –

08. య ఏకో విభాతి స్వతః శుద్ధచేతాః
ప్రకాశస్వరూపోఽపి నానేవ ధీషు।
శరావోదకస్థో యథా భానురేకః

స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

ఏది శుద్ధ చైతన్య స్వరూపమై అద్వితీయ ప్రకాశ స్వరూపమై వెలయుచు, విభిన్న జలపాత్రలలో ఒకే సూర్యుడు ప్రకాశించునట్లు, విభిన్న బుద్ధ్యుపాధుల యందు పెక్కులుగా తోచుచుండెడు ఏ ఏ నిత్యబోధ స్వరూపము కలదో ఆ ఆత్మయే నేను.

\- - - === - - -

09\. యదాఽనేక చక్షుః ప్రకాశో రవి ర్న-
క్రమేణ ప్రాశీకరోతి ప్రకాశ్యమ్।
అనేకా ధియో య స్తథైక ప్రబోధః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

సూర్యుడు అనేక నేత్రాలను క్రమముగ ఒకదాని తరువాత ఒకటిగా గాక, ఒకే సమయమున ప్రకాశింపచేయుచున్నట్లు, ఏ నిత్యబోధ స్వరూపము తాను ఒక్కటియే అయ్యును, అనేక బుద్ధులను ఉద్భాసిత మొనర్చుచున్నదో, ఆ ఆత్మనే నేను.

\- - - === - - -

10\. వివస్వత్ ప్రభాతం యదా రూప మక్షం
ప్రగృహ్ణాతి నాభాతమేవం వివస్వాన్।
యధా భాతి ఆభాసయత్యక్ష మేకః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

సూర్యుడు ప్రకాశింపచేసిన వస్తువులను నేత్రేంద్రియము గ్రహించుచున్నదే కాని, తదప్రకాశితమగు వస్తువులను గ్రహింపలేదు. అట్టి సూర్యుడుకూడ దేనివలన వెలుగును

బొంది, నేత్రాది - ఇంద్రియములను ప్రకాశింపజేయు చున్నాడో, ఆ నిత్యబోధ స్వరూపమే నేను.

- - - === - - -

11. యధా సూర్య నేకో అపి యేకశ్చలాసు
(యధా సూర్య ఏకోఽ స్వ్వనేకశ్చలాసు)
స్థిరా స్వప్యనన్వగ్ని భావ్యస్వరూపః।
చలాసు ప్రభిన్నాసు (ధీష్వేవ మేకః)ధీష్వేక ఏవ
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

ఆకాశమున తానొక్కడే వెలుగుచుండియును కదలుచుండిన నీళ్ళలో పెక్కులుగా తోచు సూర్యునివలె, చంచలమగు బుద్ధులలో తానొక్కటియే అయినా అనేకముగ తోచుచుండెడు ఏ నిత్యజ్ఞానస్వరూపము కలదో, ఆ ఆత్మయే నేను.

- - - === - - -

12. ఘనచ్ఛన్న దృష్టి ర్ఘనచ్ఛన్న మర్కం
యధా నిష్ప్రభం మన్యతే చాతిమూఢః।
తథా బద్ధవద్భాతి యో మూఢదృష్టేః
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

అజ్ఞాని దృష్టిని మేఘములు కప్పివేయగా, సూర్యుడే మేఘముల వలన కప్పబడి తన తేజస్సును పోగొట్టుకొనినాడని తలచినట్లు, అజ్ఞాని దృష్టికి బద్ధుని వలె భాసించే ఏ నిత్యోపలబ్ధిస్వరూపమగు ఆత్మకలదో అదియే నేను.

- - - === - - -

13. సమస్తేషు వస్తుష్వనుస్యూత మేకం

సమస్తాని వస్తూని యంన స్పృశన్తి।
వియద్వత్ సదా శుద్ధ మచ్ఛస్వరూపం
స నిత్యోపలబ్ధిస్వరూపోఽహ మాత్మా॥

సమస్త వస్తువులలోగూడ అనుస్యూతమగుచు, సమస్త వస్తువులవలన స్పృశింప బడక, ఆకాశమువలె శుద్ధ నిర్మల స్వరూపమై ఏ నిత్య జ్ఞానస్వరూపాత్మ వెలయుచున్నదో, అదియే నేను.

– – – === – – –

14. ఉపాధౌ యథా భేదతా సన్మణీనాం
తథా భేదతా బుద్ధిభేదేషు తేఽపి।
యథా చంద్రికాణాం జలే చంచలత్వం
తథా చంచలత్వం మమా(తవా)పీహ విష్ణో॥

శుద్ధ స్ఫటికమణి, ఉపాధివశమున వర్ణభేదము దాల్చునట్లు నీయందే విభిన్నము లగు బుద్ధులవలన భేదము కల్పింబడుచున్నది. జలతరంగములలో చంద్రకిరణములు కదలుతున్నట్లుగా, బుద్ధిచాంచల్యముకూడ నీ యందే ప్రకల్పితమై ఉన్నది.

– – – === – – –

– ఇతి శ్రీ హస్తామలకాచార్య కృత
“ హస్తామలక సంవాద స్తోత్రమ్ ” సంపూర్ణమ్ –

..2. చివరకు ఆది శంకరులు తమ గ్రామానికి శిష్య సమేతంగా వచ్చారని తెలుసుకుని పిల్లవాడిని వెంట తీసుకుని వెళ్ళి ఆయన పాదాల మీద పడవేసి తన సమస్యనంతా చెప్పాడు. ఎంతసేపటికీ తన కాళ్ళ మీద నుంచి లేవని ఆ జడుడిని ఆదిశంకరులు తన చేతులతో లేవనెత్తి కూర్చోబెట్టారు.

ఒక్కసారి అతడి వంక చూసి ఎవరు నీవు...? ఎక్కడి నుంచి వచ్చావు? నీ పేరేమిటి అని అడిగారు. పదమూడేళ్ళ పాటు ఒక్కమాట కూడా మాట్లాడక జడుడిగా పడి ఉన్న ఆ బాలుడు శంకరుల ప్రశ్నలకు గడగడ అనర్గళంగా శ్లోక రూపంలో సమాధానాలు చెప్పాడు.

తానెవరంటే సర్వవ్యాప్తమూ, సర్వోన్నతమూ, చైతన్యవంతమూ అయిన పరబ్రహ్మ (ఆత్మ) అని అన్నాడు. ఆకలిదప్పులు, శోక మోహాలు, జరామరణాలు అనే షడూర్ములు వికారాలు.. జననం, స్థితి, పెరగటం, తరగటం, విరగటం అనే షడ్భావ వికారాలు.. ఇవేవి లేని సుఖస్వరూపంగా ఉన్న పరమాత్మ స్థితే తాను.. అని అన్నాడు ఆ బాలుడు. ప్రతి జీవిలోనూ ఉండేవి ఆత్మ, పరమాత్మ కనుక దేహాలు ఎప్పటికీ శాశ్వతాలు కావు కనుక ఆ దృష్టితో చూస్తే తాను పరమాత్మనేనని ఆ బాలుడు ఆత్మ తత్వాన్ని అక్కడున్న వారందరికీ చాలా సులభంగా వివరించాడు. అరచేతిలో ఉసిరికాయను సంస్కృతంలో హస్తామలకం అని అంటారు.

అర చేతిలో ఉసిరి కాయను పెట్టుకొని ఎవరికి చూపించినా అదేమిటో వివరంగా చెప్పకుండానే అందరికి అర్ధమై పోతుంది. అంత సులువుగా దాదాపు పన్నెండు శ్లోకాలలో, ఉదాహరణలతో సహా ఆదిశంకరుల ముందు ఆ బాలుడు చెప్పినదంతా హస్తామలక స్తోత్రం అని ప్రసిద్ధి కెక్కింది. భగవత్పాదులు తనతో అంత చక్కగా మాట్లాడిన అతడి వంక మరోసారి చూసి అతడి శిరస్సున తన చేయి ఉంచి ఆశీర్వదించి దీక్షనిచ్చారు.

ఆ బాలుడి తండ్రి అయిన ప్రభాకరుడికి తేరుకోలేని ఆశ్చర్యం కలిగించింది. ఇన్నాళ్ళు తాను కొట్టినా, తిట్టినా ఏ రకమైన వైద్యాలు చేయించినా పలకని జడుడు అనుకున్న వాడు ఇంత పాండిత్యాన్ని ఎలా ప్రదర్శించ గలుగుతున్నాడు అని అనుకొంటూ కూర్చున్నాడు.

అప్పుడు భగవత్పాదులు అతడు అజ్ఞాని కాదు అని.. అజ్ఞాని అయిన వాడు ఎప్పుడూ అలా మాట్లాడలేడు అని అన్నారు. గత జన్మలో అతడొక సిద్ధ పురుషుడని, బ్రహ్మ జ్ఞాన సంపన్నుడని, తపోనిష్టలో ఉండి తనువును చాలించి జన్మించినందువల్ల ఆ నిర్వికల్ప సమాధి స్థితే ఈ జన్మలోనూ ప్రాప్తించిందన్నారు. అంతటి యోగ సిద్ధుడు సాంసారిక జీవితంలో ఉన్నందు వల్ల ప్రయోజనమేమీ ఉండదని అతడిని తన శిష్యుడిగా చేసుకుని తన వెంట తీసుకు వాళ్ళాలనుకొంటున్నట్లు జగద్గురువులు ప్రభాకరుడితో అన్నారు. ప్రభాకరుడు కూడా విషయజ్ఞాన సంపన్నుడు, శాస్త్ర కోవిదుడే కనుక శంకరుల మాటకు అడ్డు చెప్పలేదు. అప్పటి వరకూ ఏ పేరూ లేకపోయినా హస్తామలక స్తోత్రం చెప్పాడు కనుక అతడికి హస్తామలకుడు అని పేరు పెట్టి వెంట తీసుకువెళ్ళారు ఆది శంకరులు.

హస్తామలక స్తోత్రంలో హస్తామలకుడు దీనికొక చక్కటి ఉదాహరణ కూడా చెప్పాడు. ఆకాశంలో కనిపించే సూర్య చంద్రులు ఎప్పుడూ అక్కడ అలాగే కనిపిస్తారు. కానీ కదులుతున్న నీటి అలల మీద సూర్య చంద్రుల ప్రతిబింబాలు చూసినప్పుడు అవి కదులుతున్నట్లు అనిపిస్తాయి. ఇలాగే స్థిరమైన పరమాత్మ వివిధ రకాల జీవులలో ఉంటూ రకరకాల ప్రాణులనే భావన కలిగిస్తుంటున్నది ఇక్కడ పోలిక. సూక్ష్మంగా చెప్పాలంటే అన్ని జీవుల్లోనూ పరిపూర్ణ పరిశుద్ధమైన ఆ పరబ్రహ్మ ఉంటాడు. కనుక సపర్వనామ భావనను అందరూ పాటిస్తూ శాంతిమార్గాన్ని అవలంభించాలన్నది ఇక్కడ కనిపించే సందేశం.

- - -

శంకరాచార్యులు వారు స్థాపించిన నాలుగు (4) మఠాలలో ఒకటైన ద్వారకా మఠమునకు హస్తామలకను ఆధిపతిగ నియమించారు. హస్తామలక రచించిన కొన్ని గ్రంథములకు స్వయంగా శ్రీ శంకరులే వ్యాఖ్యానం రచించారు.

- - -





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. –944 044 9650, 994 994 1430)